**<u>Honourable ED Dr Vikas Bhatia addressing gathering on POSHAN MAHA 2.0 regarding Malnutrition and Anemia Mukta Bharat</u>**

# ఎనిమియా ముక్త్ భారత్ సాధించాలి



మాట్లాడుతున్న ఏయిమ్స్ ఈడీ వికాస్ భాటియా

**దిశ, బొమ్మలరామారం:**పిల్లలు,బాలింతలు ,గర్భిణుకు సంతులిత ఆహారాన్ని అందించడం ద్వారా యావత్ దేశాన్ని ఎనిమియా ముక్త్ భారత్ గా తీర్చిదిద్దాలని బీబీనగర్ ఏయిమ్స్ ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డై రెక్టర్ వికాస్ భాటియా అన్నారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ -ఏయిమ్స్ బీబీనగర్ ఆధ్వర్యంలో పోష ణ అభియాన్ మాసం అవగాహన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారి శ్రవణ్ కుమార్, ఎయిమ్స్ మెడికల్ సూపరింట్ డెంట్ డాక్టర్ నీరజ్ , డీన్ డాక్టర్ రాహుల్ నరన్ ,ఆర్ హెచ్ టీ సి ఇంచార్జ్ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

దిశ Wed, 28 September 2022
https://epaper.dishadaily.com/c/70305991

# పోషకాహారంపై అవగాహన సదస్సు

బొమ్మలరామారం,న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, మందుల వాడకం తదితర అంశాలపై అంగన్వాడీ, కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. పోషణ మాసం సందర్భంగా బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలో నిర్మించనున్న ఆసుపత్రి, డాక్టర్ల కోసం క్వార్టర్స్ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఎయిమ్స్ సూపరింటెండెంట్ రాహుల్ నర్సు, డాక్టర్ గోవిందరాజు, డాక్టర్ మధుసూధన్, స్థానిక సర్పంచి మహేశ్, ఎంపీటీసీ సభ్యురాలు ఈదమ్మ, స్థానిక వైద్యాధికారులు శ్రావణ్‌కుమార్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.



బొమ్మలరామారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా

*Source: Eenadu*
*Dated :28-09-2022*